


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 220 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 15 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :220 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 15 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఛత్తీస్‌గఢ్‌లోని పవర్ ప్లాంట్‌లో పేలుడు... 9 మంది మృతి

- శక్తి జిల్లాలోని సింగితరాయ్ గ్రామంలోని వేదాంత పవర్ ప్లాంట్‌లో ప్రమాదం
- బాయిలర్ ట్యూబ్‌లో పేలుడు
- 30 మందికి పైగా గాయాలు



పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్‌గఢ్‌లోని వేదాంత పవర్ ప్లాంట్‌లో భారీ పేలుడు చోటుచేసుకుంది. శక్తి జిల్లాలోని సింగితరాయ్ గ్రామంలోని ఈ విద్యుత్ ప్లాంట్‌లో మధ్యాహ్నం బాయిలర్ మిగతా 2లో

## క్వాంటం రంగంలో ఏపీ పయనీర్...

### టెస్ట్‌బెడ్‌లను జాతికి అంకితం చేసిన సీఎం చంద్రబాబు

- అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ప్రారంభం
- క్వాంటం టెక్నాలజీకి అమరావతిని లాంచ్‌ప్యాడ్‌గా మారుస్తామన్న సీఎం చంద్రబాబు
- ఏఐ, క్వాంటం నైపుణ్యాల్లో 45 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని ప్రణాళిక
- డిసెంబరు నుంచి అమరావతి క్వాంటం వ్యాలీని ప్రారంభించనున్నట్టు వెల్లడి
- స్వదేశీ పరిజ్ఞానంతో క్వాంటం టెస్ట్‌బెడ్‌లను అభివృద్ధి చేసినట్టు తెలిపిన ప్రభుత్వం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టెక్నాలజీ రంగంలో సరికొత్త చరిత్రను లిఖించింది. ప్రపంచ క్వాంటం దినోత్సవం, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను రాష్ట్రంలో ఆవిష్కరించారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో '1ఎస్', గన్నవరంలోని మేధా టవర్స్‌లో '1క్యూ' పేరిట ఏర్పాటు చేసిన క్వాంటం హార్డ్‌వేర్ టెస్ట్‌బెడ్‌లను ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం జాతికి అంకితం చేశారు. ఈ చరిత్రాత్మక కార్యక్రమంతో ఆంధ్రప్రదేశ్, క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించి, ధ్రువీకరించే సామర్థ్యం కలిగిన తొలి రాష్ట్రంగా అవతరించింది.

**రాష్ట్ర భవిష్యత్తుకు సరికొత్త దిశ.. దేశంలో తొలి క్వాంటం ఫెసిలిటీలు ప్రారంభం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, క్వాంటం సైన్స్ వందేళ్లు పూర్తి చేసుకున్న వేళ, ప్రపంచ క్వాంటం దినోత్సవాన ఈ ఫెసిలిటీలను ప్రారంభించుకోవడం ద్వారా చరిత్ర సృష్టించామని అన్నారు. "విజ్ఞానమే సామాజిక ప్రగతికి చిహ్నం అని చెప్పిన అంబేద్కర్ గారి జయంతి నాడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ, మేధా టవర్స్‌లో 1క్యూ క్వాంటం సిస్టమ్‌ను ఏర్పాటు చేశాం. ఈ టెస్ట్‌బెడ్‌లను పరిశోధకులకు, కంపెనీలకు, విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నాం" అని తెలిపారు. భారత తొలి ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీలకు, అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాందికర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.


**క్వాంటం టెక్నాలజీకి అమరావతి లాంచ్‌ప్యాడ్**

"పారిశ్రామిక రంగానికి విద్యుత్ ఎంత కీలకమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ అంతే ముఖ్యం. ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ అంతకన్నా ప్రధానం" అని చంద్రబాబు నొక్కి చెప్పారు. భవిష్యత్తును శాసించే శక్తి క్వాంటం సాంకేతికతలోనే ఉందని, అందుకే అమరావతిని క్వాంటం టెక్నాలజీకి లాంచ్‌ప్యాడ్‌గా మారుస్తున్నామని స్పష్టం చేశారు. ఐటీ రంగంలో తెలుగువారు పోషించిన కీలక పాత్రను మిగతా 2లో

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి

### ఏపీలోని అన్ని పార్టీలకు సీఎం చంద్రబాబు లేఖ

- మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు కోరుతూ సీఎం చంద్రబాబు లేఖ
- రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలకు కీలక విజ్ఞప్తి
- 2029 ఎన్నికల నుంచే 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పిలుపు
- ఇది పార్టీలకు అతీతమైన, దేశ గౌరవానికి సంబంధించిన విషయమని వెల్లడి
- ప్రధాని మోదీ సంకల్పాన్ని సమష్టిగా బలపరుద్దామని చంద్రబాబు విజ్ఞప్తి



పెన్ పవర్ డెస్క్:చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధినియం'పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ముందడుగు వేశారు. ఈ చారిత్రక బిల్లుకు సంపూర్ణ మద్దతు కూడగట్టే లక్ష్యంతో ఆయన రాష్ట్రంలోని అన్ని రాజకీయ మిగతా 2లో

## దివ్యాంగ విద్యార్థుల ఎవరెస్ట్ సాహసయాత్ర...

### జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్



- ప్రత్యేక అవసరాలు గల 21 మంది విద్యార్థుల ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్ర ప్రారంభం
- దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ వినూత్న కార్యక్రమం
- ఉండవల్లిలో యాత్రను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- కసి, పట్టుదలే మనల్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతాయని విద్యార్థులకు ఉద్బోధ
- సమాజంలో మార్పు కోసం ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహిస్తామన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:కసి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, ఎదు రయ్యే సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయిం చాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమగ్రశిక్ష ఆధ్వర్యంలో దేశ చరిత్రలోనే ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల 21 మంది దివ్యాంగ విద్యార్థుల బృందం చేపట్టనున్న నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి లోకేశ్ మంగళవారం ఉండవల్లిలోని మిగతా 2లో

## ఆ సోషల్ మీడియా ట్రోలింగ్ అంతా ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్

- రెడ్ బుక్ పేరుతో లోకేశ్ అల్లకల్లోలం సృష్టిస్తున్నారన్న భరత్
- అమరావతి కోసం రూ. 2 లక్షల కోట్లు అప్పులు చేయడం అసాధ్యమని వ్యాఖ్య
- జగన్ కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో ట్రోల్స్ చేయిస్తున్నారని మండిపాటు




పెన్ పవర్ డెస్క్:ఏపీలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జయంతికి, మిగతా 2లో

## అమరావతి కాదు.. ప్రజలు 'చంద్రావతి' అని పిలుస్తున్నారు



- అమరావతిని ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్న చింతా మోహన్
- తిరుపతిని రాజధానిగా చేయాలని సూచన
- నియోజకవర్గాల విభజన దేశ విభజన భావజాలానికి దారి తీయవచ్చని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశంపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రె స్ నేత చింతా మోహన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢి ల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, అమరావతి నిర్మాణంపై అభ్యంతరాలు వ్యక్తం మిగతా 2లో

## మోదీకి ట్రంప్ ఫోన్...

### 40 నిమిషాల పాటు సంభాషణ


- ఈ సంవత్సరం వీరిద్దరు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది మూడోసారి
- ద్వైపాక్షిక సహకారం సాధించిన పురోగతిపై చర్చించినట్లు వెల్లడి
- పశ్చిమాసియా ఉద్రిక్తతలు, హర్మూజ్ జలసంధిపై చర్చించామన్న మోదీ

మిగతా 2లో



## నన్ను నమ్మండి... ఇవి మోసపూరితమైనవి కావు

### తమిళనాడు ఓటర్లపై విజయ్ హామీల వర్షం



- తిరుప్పూర్ ఎన్నికల సభలో కీలక హామీలు ప్రకటించిన టీవీకే అధినేత విజయ్
- చేనేత కార్మికులు, రైతులు, ప్రభుత్వ ఉద్యోగులే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు
- ఏప్రిల్ 16న పార్టీ పూర్తిస్థాయి మేనిఫెస్టో విడుదల చేస్తామని వెల్లడి
- తమిళనాడులో 'విజిల్ విప్లవం' కోసం తనకు మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపు

పెన్ పవర్ డెస్క్:మిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, ప్రముఖ నటుడు విజయ్.. తన ఎన్నికల ప్రచారంలో హామీల వర్షం కురిపించారు. తమిళనాడు రాజకీయాల్లో కీలకమైన కొంగు ప్రాంతంలోని టెక్స్‌టైల్ హబ్‌గా పేరుగాంచిన తిరుప్పూర్‌లో మంగళవారం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు, రైతులు, చిన్న మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని పలు కీలక సంక్షేమ పథకాలను ప్రకటించారు. తమ పార్టీ పూర్తిస్థాయి ఎన్నికల మేనిఫెస్టోను ఏప్రిల్ 16న పుస్తక మిగతా 2లో



## బీహార్ నూతన ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి

- బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన సామ్రాట్ చౌదరి
- నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం
- కుష్వాహా సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి

మిగతా 2లో

## నియోజకవర్గాల పునర్విభజన...

### 543 నుంచి 850కి పెరగనున్న లోక్ సభ స్థానాలు

- ఈ నెల 16న పార్లమెంటులో పునర్విభజన, మహిల్ రిజర్వేషన్ బిల్లులు
- బిల్లులకు సంబంధించి ఎంపీలకు సమాచారం
- రాష్ట్రాల్లో 815 వరకు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు సీట్లు పెరిగే అవకాశం



పెన్ పవర్ డెస్క్:నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ప్రకారం, లోక్ సభ సీట్లు 543 నుంచి 850కు పెరిగే అవకాశం ఉంది. ఈ నెల 16న నియోజకవర్గాల పునర్విభజ న బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించి పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఎంపీలకు సమాచారం ఇచ్చింది. బిల్లులకు సంబంధించిన ప్రతులను పంపించింది.పునర్విభజన బిల్లు ప్రకారం రాష్ట్రాల్లో మిగతా 2లో

## తెలంగాణలో మండుతున్న ఎండలు... పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

- పలు ప్రాంతాల్లో 42 డిగ్రీలుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- ఉదయం 9 నుంచి భానుడి భగభగ
- గురువారం నుంచి మరింత పెరగనున్న ఎండల తీవ్రత



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచే భానుడి భగభగతో ప్రజలు మిగతా 2లో

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.



**అంబేద్కర్ శిలా విగ్రహాన్ని ప్రారంభించిన మంత్రి సంధ్యారాణి**

**సాలూరు ఏప్రిల్ 14 పెన్ పవర్.** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. మంగళవారం ఉదయం మెయిన్ రోడ్డు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో అంబేద్కర్ శిలా విగ్రహాన్ని ప్రారంభించారు. అనంతరం సభను ఉద్దేశిస్తూ మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ అంబేద్కర్ పేదరికం జయించి నిరంతర కృషితో న్యాయవాదిగా న్యాయ శాస్త్రము ఆర్థిక శాస్త్రము డిగ్రీలు పొంది రెండు సంవత్సరాల 11 నెలల 11 రోజులు శ్రమించి భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారు. భారత రాజ్యాంగం నిర్మాతగా ముసాయిదా సంఘ అధ్యక్షునిగా కొనసాగి భారతదేశానికి అన్ని వర్గాల కులాల వారికి మార్గదర్శకులు అయ్యారు. ఆయన సేవలను మనం స్మరించుకోవాలని మంత్రి సంధ్యారాణి అన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా



## ఏపీలో సూర్యఘర్ అమలుకు వేగం పెంచాలి ఎమ్మెల్యే గంటా పిలుపు

**భీమిలి, పెన్ పవర్, ఏప్రిల్ 15 :** రాష్ట్రంలో పీఎం సూర్యఘర్ పథకం అమలును మరింత వేగవంతం చేసి దేశంలో మొదటి స్థానా నికి తీసుకెళ్లాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీని వాసరావు అన్నారు. జేవీ అగ్రహారంలో నిర్వహించిన పీఎం ఎస్సీ, ఎస్టీ సూర్యఘర్ యోజన ఉత్సవ్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా సూర్యఘర్ పథకానికి భారీ స్పందన లభించిందని, మొత్తం 66.48 లక్షల మంది దర ఖాస్తు చేసుకోగా, అందులో ఆంధ్రప్రదేశ్ నుంచే అత్యధికంగా 14.72 లక్షల మంది ఉన్నారని తెలిపారు. అయితే దరఖాస్తుదారుల్లో కనీసం 10 శాతం మంది కూడా ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం సోలార్ ప్యానెల్స్ ఇన్‌స్టాలేషన్‌లో రాష్ట్రం ఆరో స్థానంలో ఉందని, అధికారులు మరియు పార్టీ శ్రేణులు సమన్వ యంతో పనిచేసి ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. దాంతో రాష్ట్రాన్ని మొదటి స్థానానికి తీసుకురావచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు.ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సోలార్ ప్యానెల్స్ అందిస్తున్నదని, అదనపు విద్యుత్‌ను విక్రయించి ఆదాయం పొందే అవకాశం కూడా ఉందని తెలిపారు. విద్యుత్ చార్జీలను గణనీయంగా తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఈపీడీసీఎల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రోజు మూడు పోలీస్ స్టేషన్లు ప్రారంభం





★ 7.5 కోట్లతో మూడు పియస్ లు ఏర్పాటు
★ నర్సీపట్నం నియోజకవర్గంలో స్పీకర్, హోం మంత్రి విస్తృత పర్యటన

**నర్సీపట్నం, పెన్ పవర్ (ఏప్రెల్ 14) :**అనకాపల్లిజిల్లా, నాతవరం, గొలుగొండ మండలాల్లో మంగళవారం ఉదయం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మరియు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. పర్యటనలో బాగంగా నాతవరంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ కాలనీలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ గృహాన్ని ప్రారంభించడంతో పాటు, రూ.7.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన నాతవరం, కృష్ణదేవిపేట, గొలుగొండ పోలీస్ స్టేషన్ భవనాలను వారు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ గంజాయి మరియు రౌడీయిజాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసులను ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణాలో ఏ పార్టీ వారు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తి లేదని, తన పర భేదం లేకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే అనుమతి లేకుండా విక్రయిస్తున్న ప్లాట్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. హోంమంత్రిగా అనిత సమర్థవంతంగా పనిచేస్తున్నారని ఆయన ప్రశంసించారు.

**అత్యాధునిక వసతులతో పోలీస్ స్టేషన్లు**

నూతనంగా ప్రారంభించిన మూడు పోలీస్ స్టేషన్ భవనాలను ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒక్కో భవనానికి రూ.2.50 కోట్ల చొప్పున నిర్మించారని అన్నారు. పది వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో, జీ ప్లస్ టూ పద్ధతిలో నిర్మించిన ఈ భవనాల్లో మహిళా పోలీసులకు రెస్ట్ రూమ్స్, బ్రీఫింగ్ హాల్, కంప్యూటర్ రూమ్, సిబ్బందికి డార్మిటరీ వంటి ఆధునిక వసతులు కల్పించారని హోం మంత్రి అనిత తెలిపారు. దీనివల్ల పోలీసు వ్యవస్థ ప్రజలకు మరింత చేరువవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐజీ గోపీనాథ్, ఎస్పీ తుహిన్ సిన్హా, తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జనసేన నియోజవర్గ ఇన్చార్జి సూర్యచంద్ర, టిడిపి నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


## మండలంలో రాజ్యాంగ నిర్మాణ సారధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 14.** భారత రాజ్యాంగ రూపశిల్పి, రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక ఆర్ ఏ ఆర్ ఎస్, గిరిజన బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏడిఆర్ ఆళ్ల అప్పలస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ చిన్నతనంలో ఎన్నో అవరోధాలు, వివక్షలు ఎదుర్కొన్నారు అన్నారు. సవాళ్లను అధిగమించి ఉన్నత స్థాయి విద్యాభ్యాసం చేసి రాజ్యాంగ రచనలు ప్రాముఖ్యమైన పాత్ర పోషించారు అన్నారు. అలాగే అంబేద్కర్ నడిపించిన పత్రికలు గురించి వివరించారు. ఆయన ఆశయ లను ముందుకు నడిపించాలని యువతను కోరారు. అసమాన్య పరిస్థితులలో, జీవితాలను నిలబెట్టుకోవడంలో, సమాజంలో స్థాయిని కనపరచడంలో ఒక్క విద్య మాత్రమే కళలను సహకారం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి, డాక్టర్ బి వెంకటేష్ బాబు, డాక్టర్ బి ఎన్ సందీప్ నాయక్, డాక్టర్ పి జోగారావు, శాస్త్రవేత్తలు అలాగే హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నూకరత్నం, ఫిజికల్ డైరెక్టర్ వరలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

## గాలికొండ, అమ్మవారిధారకొండ పంచాయతీల్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామసభ





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఏప్రిల్ 14:**గాలికొండ, అమ్మవారిధారకొండ పంచాయతీల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రామసభ నిర్వహించారు. ఆ గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ లోపల రమేష్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.అమ్మవారిధారకొండకు కనీస రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. సప్పర్ల హైస్కూల్‌లో 250 మందికి పైగా విద్యార్థులు, 15 మంది ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. అలాగే సప్పర్లలో పూర్తి స్థాయి మెడికల్ ఆఫీసర్ లేకపోవడంతో లేట్ బర్త్ సర్టిఫికెట్ సమస్యలు అధికంగా ఉన్నాయని వెల్లడించారు. అంబులెన్స్ చాలా రోజులుగా పనిచేయని పరిస్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బోడిదేవుల గ్రామానికి రహదారి, వంతెన మంజూరు అయినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని ఎంపీటీసీ తెలిపారు. మారుమూల గ్రామాల్లో పాఠశాలలలో ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరు కాకుండా వాలంటీర్లతో కాలక్షేపం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుజ్జి బాబు,మాజీ సర్పంచ్ ముర్ల సత్యవతి, బుజ్జిబాబు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.సర్పంచ్‌గా సేవలందించిన వారిని సన్మానించి వీడ్కోలు పలికారు. సెక్రటరీలు సత్యనారాయణ, కృష్ణతో పాటు సచివాలయ సిబ్బంది కూడా హాజరయ్యారు.

## కలెక్టరేట్‌లో అంబేద్కర్ జయంతి సిబ్బందికి యూనిఫారాల పంపిణీ




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 14 :**భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్క ర్ 135వ జయంతి సందర్భంగా విశాఖపట్నం కలెక్టరేట్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించా రు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు, సామాజిక న్యా యం కోసం ఆయన చేసిన పోరాటం, సమాన త్వం కోసం చూపిన మార్గం గురించి వక్తలు ప్రస్తావించారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారిణి బి.వి. రాణి, వివిధ విభాగాల సూపరింటెండెం ట్లు, విశాఖపట్నం రెవెన్యూ సర్వీస్ అసోసియే షన్ జిల్లా అధ్యక్షుడు యస్. త్రినాదరావు, కార్యదర్శి పేర్లి శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.అదే సందర్భంగా విశాఖపట్నం రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న 45 మంది నాల్గవ తరగతి సిబ్బందికి ఒక్కొక్కరికి రెండు జతల యూనిఫారాలు అందజేశారు. ఈ కార్యక్రమం సిబ్బందిలో ఆనందాన్ని కలిగించింది.

అంబేద్కర్ ఆలోచనలు సమాజ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు




విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జనసేన

**నివాళులర్పించిన జనసేన నాయకులు బెహరా భాస్కరరావు**

పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు బెహరా భాస్కరరావు నివాసం వద్ద కార్యక్రమం నిర్వహించి, కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. తరువాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి బెహరా చేతుల మీదుగా పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ, సమాజ సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గునిశెట్టి శ్రీనివాసరావు, గేదెల మురళీకృష్ణ, గొడ్డు నాగరాజు, కంపర కోటీశ్వరరావు, ధవళ మోహన్, బురెడ్డి గోపి, షేక్ వల్లి, ఇవి రమణ, సీరపు రెడ్డి, చిక్కాల ఈశ్వరరావు, రాపర్తి అప్పారావు, బలిజి అప్పలనాయుడు, నానాజీ, కనకరాజు, గొంతిన శ్రీను, రాజు, జివి రమణ, దేరేడ్ల సత్యనారాయణ రెడ్డి, నాయుడు, వెంకట్రావు, బలిరెడ్డి నాగేశ్వరరావు తదితర జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

**పూలమాలవేసి నివాళులర్పించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు**





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 14 :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు, విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. 135వ జయంతి సందర్భంగా 91వ వార్డు లక్ష్మీ నగర్, గోపాలపట్నం, బాజీ జంక్షన్ ప్రాంతాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు హాజరై, డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఆయన రచించిన రాజ్యాంగం భారత పరిపాలనా వ్యవస్థకు బలమైన పునాది వేసిందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా దళిత సమాజానికి హక్కులు సాధించుకునే దిశగా రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందని గణబాబు అన్నారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను అంబేద్కర్ దేశానికి అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పశ్చిమ నియోజకవర్గ నాయకురాలు అంగ దుర్గ ప్రశాంతి, జై భీమ్ సంక్షేమ సంఘ సభ్యులు బండి దుర్గేష్, తులసి, రామకృష్ణ వివిధ దళిత సంఘాల నాయకులు, కూటమి నాయకులు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్కి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని, సమాజంలో సమానత్వాన్ని కాపాడాలని నాయకులు పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన నాయకులు బెహరా భాస్కరరావు**



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 14 :** జీవీఎంసీ 91వ వార్డు, లక్ష్మీ నగర్లో జై భీమ్ సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకుడు బెహరా భాస్కరరావు ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ కేంద్ర మంత్రి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బెహరా భాస్కర రావు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతదేశానికి గొప్ప సేవలు చేసిన ప్రముఖ న్యాయవాది, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని కొనియాడారు. అంటరానితనం నిర్మూలన, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. స్వతంత్ర భారతదేశపు తొలి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాధా రంగ మిత్రమండలి విశాఖ జిల్లా అధ్యక్షులు గేదెల మురళీకృష్ణ, బండి దుర్గేష్, తెలుకుల రమేష్, సామాజిక కార్యకర్త ఇండిగుబిల్లి ఉమామహేశ్వరరావు, గొడ్డు నాగరాజు, అనంత్, గంగరాజు, మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు. మహిళలు, జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** టెక్కలి లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వైఎస్సార్సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త. లిపేరాడ తిలక్ మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. వైయస్సార్ సిపి ఎస్సి సెల్ విభాగం ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సింహాచలంలో నాదస్వర విద్యార్థులకు లక్ష రూపాయల సామగ్రి పంపిణీ



**దేవస్థానం ఆధ్వర్యంలో కళల ప్రోత్సాహానికి మరో ముందడుగు పడింది**

**విద్యార్థులకు సామాగ్రి పంపిణీ చేసిన ఈవో ఏఈఓ**

**సింహాచలం, పెన్ పవర్, ఏప్రిల్ 14 :** ఆధ్యాత్మిక సేవలతో పాటు సాంప్రదాయ కళలను అభివృద్ధి పరచడంలో భాగంగా, దేవస్థానం నిర్వహిస్తున్న నాదస్వర పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా సామగ్రి పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాదస్వరం, డోలు అభ్యసిస్తున్న విద్యార్థుల సాధనకు అవసరమైన సుమారు రూ.1 లక్ష విలువ గల పరికరాలను అందజేశారు. ముఖ్యంగా డోలు వాయిద్యానికి అవసరమైన ఆకులు, మూతలు (లెదర్ యాక్సెసరీస్) వంటి కీలక సామగ్రి విద్యార్థులకు పంపిణీ చేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి జె. వెంకట్రావు, సహాయ కార్యనిర్వహణాధికారి వి రమణ మూర్తి స్వయంగా విద్యార్థులకు ఈ సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ సాంప్రదాయ కళలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, విద్యార్థులు క్రమశిక్షణతో సాధన చేసి కళలో ప్రావీణ్యం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి గాయత్రి, వేద పాఠశాల ప్రిన్సిపాల్తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. దేవస్థానం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ కళాభ్యాసానికి ఇది ఎంతో ప్రోత్సాహంగా నిలుస్తుందని తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి135 వేడుకలు....



**పలాస, పెన్ పవర్ : ఏప్రిల్ 14:**భారత్ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలు దళిత హక్కుల పరిరక్షణ సమితి పలాస మండల శాఖ . కాశీబుగ్గ ఓల్డ్ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహశీ వద్ద జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా దళిత హక్కుల పరిరక్షణ సమితి గౌరవాధ్యక్షులు శ్రీ పిలక కృష్ణారావు, జడ్పీహెచ్ఎస్ కాశీబుగ్గ ప్రధానోపాధ్యాయులు చిన్నమనాయుడు గారు మరియు గురుబెల్లి సత్యనారాయణ గారిచే పతాకావిష్కరణ చేయడం జరిగినది, విగ్రహానికి మొదటగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కమిషనర్ పాటు దళిత హక్కుల పరిరక్షణ సమిత అధ్యక్షులు తెప్ప పాపారావు, పూలమాల అలంకరణ చేశారు. తదుపరి ఈ కార్యక్రమంలో బేరి అప్పారావు మాస్టర్ గారు నగిరి తారక పూర్ణాన అప్పలరాజు ,కోనపల్లి రవికుమార్ ,తుంగనశంకర్ పద్మలోచన, మాస్టారు, దుర్యోధన మాస్టారు గారు, ఆదివాసి హక్కుల సంఘం అధ్యక్షులు జగన్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు గారు అంబుసోలి యువకులు సిహెచ్ రామకృష్ణ . దేవ, సంజీవరావు బోనాల ప్రవీణ్ గారు తారకేశ్వరరావు గారు రైల్వే ఎస్సీ ఎస్టీ సంఘ సభ్యులు గిరి బోనెల కృష్ణారావు మట్ట రామకృష్ణ గారు బోనెల రమణారావు గారు పాల్గొన్నారు అనంతరశీ ప్రజా సంఘాల ప్రతినిధులు సిఐటియు జిల్లా కార్యదర్శి నెయ్యల గణపతి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు, అలాగే వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ,మండల సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు స్థానిక నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేశారు. ఈ కార్యక్రమానికి దళిత హక్కుల పరిరక్షణ సమితి కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన పలాస శాసనసభ్యులు శ్రీమతి గౌతు శిరీష...





**పలాస, పెన్ పవర్ : ఏప్రిల్ 14:**ఈ సందర్భంగా శిరీషమాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయానికి ప్రతీక, మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు.

డాక్టర్ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువల కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి. ఆయన రచించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలకు హక్కులు, సమాన అవకాశాలు కల్పిస్తూ భారతదేశాన్ని ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామ్య దేశంగా నిలిపింది.

అంబేద్కర్ గారి ఆశయాలు ప్రతి ఒక్కరి జీవితంలో మార్గదర్శకంగా నిలవాలి. సామాజిక అసమానతలు తొలగించి, ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కలిగిన సమాజ నిర్మాణం కోసం ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11 వ వార్డులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఏప్రియల్ 14:**విశాఖ తూర్పు నియోజకవర్గం 11వ వార్డు అంబేద్కర్ జంక్షన్ వద్ద డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు వార్డ్ అధ్యక్షులు ముగడ రాజారావు,కాకి గంగరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి పల నివాళులర్పించారు.వార్డ్ అధ్యక్షులు మాట్లాడుతు పేద బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు దేశ అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్: బి ఆర్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు, కార్యక్రమంలో బిజెపి నాయకులు సన్యాసిరావు, జనసేన వార్డు అధ్యక్షులు సారిపల్లి రాము, రామడుగు విక్రమ్ బాబు, నాయకులు కృష్ణంరాజు,నాయుడు, సూర్యనారాయణ,సిహెచ్ ఆదినారాయణ రాజు,బోయి శ్రీను,పచ్చిపాల శ్రీను, ప్రేమ్ కుమార్,చిన్నారావు,కిషోర్, కొల్లి ఎర్రాజీరావు, బోదా



లక్ష్మణరావు,అప్పారావు, పల్లా నాని, బోయ శంకర్. మహిళలు మజ్జి లక్ష్మి, రాజేశ్వరి, చందక లలిత, కోడూరి జ్యోతిర్మయి, తదితరులు పాల్గొన్నారు,

## డిజిపురం హైస్కూల్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు




**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** సంతబొమ్మాలి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

మొదట పాఠశాల ఆవరణలోని జాతీయ నాయకుల విగ్రహాలకు పూల మాలంకృతులు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి సామ.రాజు 25000 రూపాయల వ్యయంతో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మండల విధ్యాధికారి జలుమూరు చిన్నవాడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిట్ట గంగన్న లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిలు చిరంజీవి, షణ్ముఖరావు, కామేశ్వరరావు, రామారావు, చిన్నారావులు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ పితామహుడిగా పిలుస్తారని అన్నారు సమాజంలో సమానత్వం న్యాయం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ వివక్ష , అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారనీ, విజయానికి విద్యే కీలకం అని ఆయన విశ్వసించారని తెలిపారు. తమ హక్కుల కోసం నిలబడటానికి ఆయన ఎంతో మందికి స్ఫూర్తి ఇచ్చారన్నారు. ఆయన అందించిన గొప్ప సేవలను స్మరించుకుందాం అని ఆయన గర్వపడేలా చేద్దాము అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. విగ్రహదాత సామ రాజు దంపతులు ప్రధానోపాధ్యాయులను దుస్సాలువాతో సత్కరించారు. పూర్వ విద్యార్థి తను చదువుకున్న పాఠశాల పట్ల అభిమానముతో అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి పాఠశాల పట్ల తన అభిమానాన్ని నిరూపించుకుని ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, జె.శ్రీనివాసరావు, సూర్యప్రకాష్, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, అన్నాజీ, శారదాంబ, లక్ష్మీనారాయణ, మురళీధర రాజు, రాము, శ్రీధర్, విజయలక్ష్మి, లక్ష్మున్నాయుడు, కొర్లాపు.శ్రీనివాసరావు, లక్ష్మణమూర్తి,నారాయణరావు డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, సిఆర్పి గిరి పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే పంచాయతీల అభివృద్ధి

**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** ప్రజల సహకారం తోనే పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర కళింగ వైశ్య కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. కోటబొమ్మాలి మండల కేంద్రం లోని పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా ప్రజలకు త్రాగునీరు, వీధిలైట్లు, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచటం ఇక అధికారులపైనే ఉందని ఆయన అన్నారు. ఇలాంటి గ్రామ సభలో ప్రజలు సమస్యలు తెలియజేస్తే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. నేను నా భార్య సుమారు 24 సంవత్సరాలు సర్పంచ్‌లుగా పని చేశామని మా హాయాంలో ప్రతి వీధి తిరిగి సమస్యలు పరిష్కరించేవారిమని ఆయన అన్నారు. కేంద్రపౌరవిమానాయానశాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మంత్రి అచ్చెన్నాయుడు నేరుగా నిధులు ఏర్పాటు చేయటం వల్ల గ్రామాల్లో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు. ఈ గ్రామ సభలో డీపీవో గోపిబాల, డీఎల్‌పీవో అలివేలు మంగమ్మ,. పంచాయతీ ప్రత్యేక అధికారి కె. ఫణీంద్రకుమార్, టిడిపి మండల పార్టీ అద్యక్షుడు సత్య శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రి, కొత్తమ్మతల్లి పాలమండలి అద్యక్షుడు కోరాడ గోవిందరావు, కోరాడ పెద్ద గోవింద తదితరులు పాల్గొన్నారు. అలాగే కస్తూరిపాడు పంచాయతీలో గ్రామ సభ నిర్వహించి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని ప్రత్యేకాధికారి నారాయణరావు, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణలు అన్నారు.




## అంబేద్కర్ వ్యక్తి కాదు మహోన్నతమైన శక్తి

- 135 జయంతి సభలో వక్తలు వెల్లడి.





**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక వ్యక్తి కాదని మహోన్నతమైన శక్తి అని వక్తలు కొనియాడారు. అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని సంతబొమ్మాలి మండలం దండు గోపాలపురం సంత మైదానంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి పలువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ అందరివారని, ఏ ఒక్క కులానికో వర్గానికో చెందిన వారు కాదని అన్ని వర్గాలలో ఉన్న అట్టడుగు వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయులు అని అన్నారు. తన అపారమైన మేధాశక్తితో అన్ని కులాలకు అన్ని రంగాల్లో సమానత్వంతో పాటు స్త్రీలకు ప్రత్యేకమైన హక్కులు అందరికీ ఓటు హక్కు కల్పించే విధంగా భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రూపకల్పన చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొత్తూరు నవజీవన్ యూత్ ,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సభలో వడ్డితాండ్ర, దండు గోపాలపురం మాజీ సర్పంచులు అట్టాడు తిరుపతిరావు ,మార్పు అశోక్ చక్రవర్తి, ఎంపిటీసీ ప్రతినిధి కోత సతీష్, జిల్లా వ్యవసాయ సంఘం నాయకులు కోత మధుసూదన్ రావు, సమాచార హక్కు చట్టం జిల్లా నాయకులు అనపాన షణ్ముఖరావు, ఉపాధ్యాయులు చిన్నారావు, వాసులు, రాజులు, యూత్ సభ్యులు కరగాన ఢిల్లీ, కొంచాడ శివాజీ ,సామ ఆదినారాయణ , కొంచాడ సోమేశ్ , సామ రాజులు,దొంగ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుని స్మరించుకుందాం .. ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు






**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 14:** చీపురుపల్లిలో ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు చీపురుపల్లిలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా చీపురుపల్లి పంచాయితీ ఆఫీస్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రివర్యులు పోలిట్ బ్యూరో సభ్యులు చీపురుపల్లి శాసనసభ్యులు గౌరవ శ్రీ కిమిడి కళా వెంకటరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కళా వెంకటరావు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారతరత్న, డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ఈరోజు భారతదేశం అవిచ్ఛిన్న భూభాగంగా ఉన్నదని తెలియజేశారు. పేద బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు ,మరియు దేశఅభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. సమాజంలో అంటరానితనం నిర్మూలన , వివక్షపై అలుపెరిగిన పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని కళా వెంకట్రావు అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశానికి వారు అందించిన సేవల మరించుకుందాం అని కళా వెంకటరావు అన్నారు.

ఈ జయంతి కార్యక్రమంలో చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ కుచ్చర్లపాటి త్రిమూర్తుల రాజు, చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, ఆర్ ఇ సి ఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, గవిడి నాగరాజు, గరివిడి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సారిపాక సురేష్ బాబు, విజయనగరం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు పైలా బలరాం, గుర్ల మండలం నాయకులు వెన్ని సన్యాసినాయుడు, ఏఎంసీ చైర్మన్ తాడ్డి చందు, చనమల మహేశ్వరరావు, విసనగిరిశ్రీనివాస్‌ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చీపురుపల్లిలో "ప్రధాన మంత్రి ఎస్సీ/ఎస్టీ సూర్యఘర్ యోజన ఉత్సవ్" ప్రారంభం: గిరిజన కుటుంబాలకు సోలార్ వెలుగులు. కిమిడి కళా వెంకటరావు






**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 14:–** విద్యుత్ బిల్లుల భారం నుంచి విముక్తి.. అదనపు విద్యుత్ అమ్మకంతో ఆదాయం లభిస్తుందని కిమిడి కళా వెంకటరావు అన్నారు.

చీపురుపల్లి మండలం మెట్టపల్లి గ్రామంలో "ప్రధాన మంత్రి ఎస్సీ/ఎస్టీ సూర్యఘర్ యోజన ఉత్సవ్" పథకాన్ని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి వర్యులు మరియు చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళావెంకట రావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన "సూర్యాంధ్ర ప్రగతి పథం" జెండాను ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కళావెంకట రావు మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ. 75,000 కోట్ల భారీ పెట్టుబడితో కోటి ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. "ప్రధాన మంత్రి ఎస్సీ/ఎస్టీ సూర్యఘర్ యోజన ఉత్సవ్" ద్వారా గిరిజన కుటుంబాలకు ఈ సోలార్ ప్యానెల్స్ ఉచితంగా అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ మరియు ఎస్టీ గృహ వినియోగదారుల ఇంటి పై కప్పు పై 2 ఏఝూ సోలార్ పలకలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారన్నారు.దీని ద్వారా లబ్ధిదారులు తమ ఇంటిపైనే కరెంట్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందడమే కాకుండా, అదనంగా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను ప్రభుత్వానికి విక్రయించి డబ్బు సంపాదించవచ్చని పేర్కొన్నారు. సోలార్ ప్యానెల్స్ అమర్చిన ప్రతి ఇంటికి విద్యుత్ శాఖ నెలకు రూ. 200/- అద్దె రూపంలో చెల్లిస్తుందని ఆయన వివరించారు.

విద్యుత్ మోటార్ల గురించి ప్రస్తావిస్తూ.. జిల్లా వ్యాప్తంగా 1600 దరఖాస్తులు రాగా, అందులో ఒక్క మన నియోజకవర్గం నుంచే 700 దరఖాస్తులు రావడం సంతోషకరమని అన్నారు. దరఖాస్తులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన వారందరికీ బోర్లు మంజూరు చేసేలా చూడాలని ఎస్.ఈ . లక్ష్మణరావు ని ఎమ్మెల్యే కోరారు.

ఇటీవల ముఖ్యమంత్రి చీపురుపల్లి వచ్చినప్పుడు నియోజకవర్గ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లానని ఎమ్మెల్యే తెలిపారు. తోటపల్లి కాలువ ద్వారా పంటల సాగుకు నీటి డిమాండ్ ఎక్కువగా ఉన్నందున, అలాగే భూగర్భ జలాలు పెరిగిన నేపథ్యంలో రైతులు ఎక్కువ సంఖ్యలో మోటార్లు, బోర్లు అడుగుతున్నారని ముఖ్యమంత్రికి వివరించినట్లు చెప్పారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, నియోజకవర్గానికి అదనంగా బోర్లు, మోటార్లు కేటాయించేలా చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

ఆర్‌ఈసీఎస్ పునరుద్ధరణ కోసం గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయని, కొద్దిరోజుల్లో ఈ అంశం ఒక కొలిక్కి వస్తుందన్న ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ పథకం ద్వారా చీపురుపల్లి నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు చేకూరే లబ్ధి వివరాలను అధికారులు వెల్లడించారు:

మొత్తం ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులు: 6,323 మంది.

మొదటి విడత లబ్ధిదారులు: 1,835 మంది.

సోలార్ రూఫ్ టాప్ కెపాసిటీ: 3.67 మెగావాట్లు.

కేటాయించిన సబ్సిడీ: రూ. 22.34 కోట్లు.

పథకాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్న అధికారులను ఎమ్మెల్యే కిమిడి కళావెంకట రావు ఈ సందర్భంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## గూడెం కొత్తవీధిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఏప్రిల్ 14:**మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు, ప్రజలు ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ సమాజంలోని పీడిత వర్గాల అభ్యున్నతికి, సమాన హక్కుల సాధనకు జీవితాంతం కృషి చేసిన మహానేతగా పలువురు వక్తలు కొనియాడారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గొర్లె వీర వెంకట్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొర్ర బలరాం, మండల ప్రధాన కార్యదర్శి నాగమణి, జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షుడు గడుతూరి పరిమేశ్వరరావు, రింతాడా కార్యదర్శి గబులంగి గణేష్, సాగిన బ్రహ్మాజీ, పీసా సభ్యుడు లకే రామచంద్ర, జనసేన నాయకుడు నరసింగరావు, మాజీ జడ్పీటీసీ నళిని, టీడీపీ నాయకులు ముక్కాలి మహేష్, ముక్కాలి రమేష్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు, గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. "జోహార్ అంబేద్కర్ జోహార్" అంటూ నినాదాలు చేశారు.వేడుకల్లో పాల్గొన్నవారు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, సమాజంలో సమానత్వం, న్యాయం, సోదరభావం నెలకొల్పేందుకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## అగ్ని ప్రమాధాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** హఠాత్తుగా సంభవించిన అగ్నిప్రమాదాలు నివారణ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోటబొమ్మాలి మండల అగ్నిమాపకాధికారి రెడ్డి కోరారు. కోటబొమ్మాలి మండల కేంద్రంలో ఈనెల 14 నుండి 20వ తేదీవరకు జరుగనున్న అగ్నిమాపక వారోత్సవాలను మంగళవారం ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ముంబాయి వాడరేవులో జరిగిన యుద్ధనౌక ప్రమాదంలో 330మంది నావికా సిబ్బందితో పాటు 63మంది అగ్నిమాపక సిబ్బంది మరణించారని, దీనికి గుర్తుగా ప్రతియేటా వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అగ్నిమాపక కేంద్రం లో అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తు జెండా ఎగురవేసి నివాళులర్పించారు. అనంతరం అగ్నిమాపక కార్డులు ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# డిసిసిబి కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ


**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 14:**భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా డీసీసీబీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి.

ఈ కార్యక్రమానికి డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ, అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి అపూర్వమని తెలిపారు. ఆయన రచించిన రాజ్యాంగం దేశానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు.

అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను పాటించాలని పిలుపునిచ్చారు. సమాన హక్కులు, సమగ్ర అభివృద్ధి సాధనలో అంబేద్కర్ మార్గం అనుసరించాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీసీబీ సిబ్బంది పాల్గొన్నారు.



# సిరిమాను ఉత్సవ ఏర్పాట్లును పరిశీలించిన సిఐ

**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** కోటబొమ్మాళి మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో ఈనెల 19 నుంచి 28 వ తేదీ వరకు జరగనున్న గ్రామదేవత అసిరతల్లి సిరిమనోత్సవాల ఏర్పాట్లును మంగళవారం టెక్కలి సిఐ కె. శ్రీనివాసరావు, కోటబొమ్మాళి ఎస్సై వి. సత్యన్నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవాలు జరిగిన రోజులల్లో ట్రాఫిక్, వాహన పార్కింగ్ తదితర అంశాలను గ్రామ పెద్దలను అడిగి తెలుసుకున్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తుల సంఖ్య, సిరిమాను తిరిగే రూట్ అదితర అంశాలను గ్రామస్థులను అడిగి తెలసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవాలు నిర్వహించు కోవాలని గ్రామస్థులకు సూచించారు.



## రికార్డు స్థాయి లాభాలతో డీసీసీబీ దూసుకెళ్తోంది

- ఎన్‌పీఏల తగ్గింపు -- డిపాజిట్ల పెరుగుదల
- ఆంక్షల సడలింపు దిశగా కీలక ముందడుగు
- ఉద్యోగుల ప్రవర్తనపై ప్రజలు కంప్లైంట్ చేస్తే చర్యలు తప్పవు
- డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున



**చీపురుపల్లి పెన్ పవర్ , ఏప్రిల్ 14:**జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబీ) ఈ ఆర్థిక సంవత్సరంలో విశేషమైన ఆర్థిక పురోగతిని సాధించిందని విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున తెలిపారు.

మంగళవారం డీసీసీబీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ 22 కోట్ల రూపాయల ప్రొవిజనల్ లాభాలను నమోదు చేసిందని, గత ఏడాది ఇది కేవలం 7 కోట్లకు మాత్రమే పరిమితమైందని పేర్కొన్నారు. లాస్‌గా భావించిన ఆస్తుల నుంచే సుమారు 12 కోట్ల రూపాయలను వసూలు చేసి లాభాలను గణనీయంగా పెంచామని వివరించారు.

నేను బాధ్యత చేపట్టినప్పుడు 110 కోట్లుగా ఉన్న ఎన్‌పీఏలను ప్రస్తుతం 89 కోట్లకు తగ్గించామని, ఎన్‌పీఏ శాతం 3.12 నుండి 2.56కి తగ్గిందన్నారు.

బ్యాంక్‌పై నిరంతర పర్యవేక్షణతో క్రింది స్థాయి అధికారుల పనితీరును మెరుగుపరచడంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.

డిపాజిట్లు కూడా 65 కోట్ల మేర పెరిగి బ్యాంక్ ఆర్థిక స్థితి మరింత బలోపేతమైందన్నారు.

ఈ సానుకూల పరిణామాలతో రిజర్వ్ బ్యాంక్ , నాబార్డ్ విధించిన ఆంక్షలు సవరించే దిశగా ముందడుగు పడిందని చెప్పారు.

మొండి బకాయిల వసూళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఏప్రిల్--మే నెలల్లో బకాయిలు చెల్లించని వారికి చట్టపరమైన చర్యలు ప్రారంభిస్తామని హెచ్చరించారు.

పట్టణ పరిసర ప్రాంతాల్లో నూతన హౌసింగ్ రుణాలను అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. బ్యాంక్ సేవల్లో ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సమర్థవంతమైన నిర్వహణ, కట్టుదిట్టమైన పర్యవేక్షణతో డీసీసీబీని లాభాల బాటలో నడిపిస్తున్నామని అన్నారు.

జిల్లా ప్రజానీకం బ్యాంక్ సిబ్బందిపై కంప్లైంట్ లు వస్తే ఏ స్థాయి ఉద్యోగుల పైన విచారణ జరిపించి తప్పు రుజువైతే కఠిన చర్యలు ఉంటాయని చైర్మన్ కిమిడి నాగార్జున స్పష్టం చేశారు.

## ఆకాశలకువరంలో ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదినం వేడుకలు



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** సంతబొమ్మాలి మండలం ఆకాశలకువరం గ్రామం లోని శ్రీ శ్రీ ఉమా మల్లి కేశ్వర ఆలయ ప్రాగణంలో వెలిసిన శ్రీ విఘ్నేశ్వర రామాలయం అయ్యప్ప స్వామి దేవాలయం లో స్వామి వారి పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ గురుస్వామి స్వామివారికి పంచామృతంతో స్నానం నిర్వహించారు. సన్నిధానం గురుస్వామి కన్నయ్య పడి పూజా కార్యక్రమలు నిర్వహించారు. భక్తులు పూజా కార్యక్రమం తో పాటు భజన కార్యక్రమంలో నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో అయ్యప్ప అయ్యప్ప భక్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

ఆలయ ధర్మకర్త యండయ్య రెడ్డి , ఆలయ ధర్మకర్త కుటుంబ సభ్యులు, వల్లయ్య., కృష్ణ, మల్లేష్ గురుస్వామి, వసంత, ఆకాశలఖవరం. సీరపువానిపేట, సుగ్గువానిపేట గులావానిపేట గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు

## సంకాడ పంచాయతీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 14 :**సంకాడ పంచాయతీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ జేఈఈ,పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కళ్యాణ్, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దేశగిరి గోవిందరావు, జనసేన నాయకుడు ఊలం ఈశ్వరరావు తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దేశగిరి గోవిందరావు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రముఖ సంఘ సంస్కర్తగా, ఆర్థికవేత్తగా, న్యాయవాదిగా దేశానికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. దళిత వర్గాల అభ్యున్నతికి, అంటరానితన నిర్మూలనకు జీవితాంతం పోరాడారని, స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించి సమానత్వ సాధనకు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాజుబాబు, జనసేన పంచాయతీ అధ్యక్షుడు ఊలం ఈశ్వరరావు, యూనిట్ ఇంచార్జి మామిడి, చంటిబాబు, కోశాధికారి దేశగిరి సంజీవరావు, ఉపాధ్యక్షురాలు రాలు సుభద్ర, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ రాఘవులు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు..



**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 14:**ఈరోజు చీపురుపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని చీపురుపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్ రాఘవులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి ఎస్ రాఘవులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి శంకర్రావు , సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ దామోదర్ రావు ,మరియు సిబ్బంది అందరూ అంబేద్కర్ పటానికి పూల మాలలు వేసి పూలను జల్లి అంబేద్కర్ ను స్మరించుకోవడం జరిగింది . దీనిలో భాగంగా ఆయన చేసిన గొప్ప కార్యక్రమాలు వాటి ఫలంగా ఇప్పుడు జరుగుతున్న సమసమాజ స్థాపన గురించి గౌరవ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ తో పాటు సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ మరియు తోటి సిబ్బంది పాల్గొనడం జరిగింది .

## జాతి కోసం రాజకీయ నాయకులు మారమని అంబేద్కర్ సాక్షిగా "తెలుగు శక్తి" మనవి





- జాతిని తాకట్టు పెట్టి పదవులు తెచ్చుకునే నాయకులు కాదు..
- జాతి కోసం పదవులను తృణప్రాయంగా వదులుకునే నిజాయితీ గల నాయకులు కావాలి
- దళితుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు
- అంటరానితనం నిర్మూలనకు మరియు సమానత్వం కోసం కృషి
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ (బివిఆర్)

**విశాఖపట్నం ఏప్రిల్ 14(పెన్ పవర్)**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ (బివిఆర్) మంగళవారం ఉదయం విశాఖపట్నంలో ఎల్ఐసి బిల్డింగ్ దగ్గర ఆయన విగ్రహానికి పూలుమాలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా బివిఆర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పి, సంఘ సంస్కర్త మరియు దళితుల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు. మహర్ కుటుంబంలో జన్మించి, చిన్నతనంలో కుల వివక్షను ఎదుర్కొన్న ఆయన, అపారమైన మేధస్సుతో ఉన్నత విద్యను అభ్యసించారు. స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయశాఖ మంత్రిగా, అంటరానితనం నిర్మూలనకు మరియు సమానత్వం కోసం కృషి చేశారు.

జాతిని తాకట్టు పెట్టి పదవులు తెచ్చుకునే నాయకులు కాదు మనకు కావాల్సింది జాతి కోసం పదవులను తృణప్రాయంగా వదులుకునే నిజాయితీ గల నాయకులు కావాలి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరుకునే వారని ఇప్పటికైనా జాతి కోసం రాజకీయ నాయకులు మారమని అంబేద్కర్ సాక్షిగా తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ పప్పూరు నికుంజ్, ఫిలిం డైరెక్టర్ వి.వంశీ బాబు, ప్రొఫెసర్ పెంటకోట త్రినాధరావు, కంఠంనేని కృష్ణ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన అధికారులు

**పాడేరు, పెన్ పవర్,ఏప్రిల్ 14:**డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి. నిశాంతి, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అమిత్ బర్దర్ ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక న్యాయ సాధకుడిగా పీడిత వర్గాల హక్కుల కోసం పోరాడిన మహానేత అని కొనియాడారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే విలువలను ఆయన సమాజానికి అందించారని తెలిపారు. "విద్య పొందండి, సంఘటితమవండి, పోరాడండి" అనే ఆయన సందేశం నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అమిత్ బర్దర్ మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు అనంతరం తొలిసారిగా జిల్లా కలెక్టర్ పోలీస్ కార్యాలయాన్ని సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. లా అండ్ ఆర్డర్ నిర్వహణలో పోలీసు శాఖపై మరింత బాధ్యత ఉందని తెలిపారు.



జిల్లా కలెక్టర్ టి. నిశాంతి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కోసం పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని, రెండు విభాగాలు కలిసికట్టుగా పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్, డీసీఆర్‌బీ, ఎన్‌డీపీఎస్, స్పెషల్ పార్టీ సిబ్బందితో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కుంచుమాంబ అమ్మవారి పండగ మహోత్సవాలు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన నాయకులు బెహరా భాస్కరరావు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 14 :** జీవీఎంసీ 89వ వార్డు, సరోజినీదేవి పరిసర ప్రాంతంలోని ఎల్లపువానిపాలెంలో శ్రీ గ్రామదేవతల అభివృద్ధి మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కుంచుమాంబ అమ్మవారి పండుగ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని, ఆలయాన్ని సందర్శించి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి, గ్రామ ప్రజల శ్రేయస్సు, శాంతి, సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు.


ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బొడ్డేటి అప్పారావు, కార్యదర్శి అక్కిరెడ్డి సత్యనారాయణ, క్యాషియర్ ఎల్లపు శ్రీనివాసరావు, సహాయ కోశాధికారి బొడ్డేటి రాము, అలాగే గేదెల మురళీకృష్ణ, ఇవి రమణ, కంపర కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు శ్రీ గ్రామదేవతల ఆలయముల అభివృద్ధి మరియు ఉత్సవ కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో హాజరై పండుగను విజయవంతం చేశారు. పండుగ సందర్భంగా ఆలయం అందంగా అలంకరించబడగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ మహోత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి.

## నందిగాం లో ఏ సిఎల్ పి ప్లాన్ తయారీపై వర్క్ షాప్

**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** నందిగాం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో మంగళవారం ఏ సి ఎల్ పి ప్లాన్ తయారుపై మండల స్థాయి వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా వివోఏ అధ్యక్షులు, ఈనారీ, సిఆర్పి, మండల మహిళా సమాఖ్య సభ్యులకు 2 రోజులు శిక్షణ ఇచ్చారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక రుణం, జీవనోపాదుల ప్రణాళికలు తయారుచేయాలని మండల స్థాయి వర్క్ షాపులో సభ్యులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు ఎస్ అరుణ, ఏ పి ఎం మనోరత్నం, అకౌంటెంట్ రజిని సిసిఎస్ లు పద్మ ,హైమా భుజంగరావు వివోఎస్ తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ కిచెన్ లు వద్దు, కార్మికులకు ఉపాది భద్రత కల్పించాలి....



**పలాస, పెన్ పవర్ : ఏప్రిల్ 14....** మధ్యాహ్న భోజనం పథకంలో స్మార్ట్ కిచెన్ ల ప్రతిపాధన రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి, యూనియన్ అధ్యక్షులు పి భూదేవి డిమాండ్ చేశారు. పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కు మధ్యాహ్నం భోజనం పధకం కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ఉపాది భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ కిచెన్ ప్రతిపాధనరద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు ప్రతి విద్యార్థికి 20 రూపాయలకు పెంచాలని, వంట నిర్వహణకు ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం, ఐడెంటీ కార్డులు, యూనిఫారం ఇవ్వాలని కోరారు. పథకం ప్రారంభంలో జీతం లేకపోయినా శ్రమకొర్చి అప్పులు చేసి నడిపిస్తే ఇప్పుడు ఈ కొత్త విధానం వల్ల కార్మికులకు ఉపాది లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటకే నడుపుతున్న కేంద్రీకృత వంట శాలలలో కార్మికుల కంటే మెరుగ్గా ఏమి లేదని, అలాంటప్పుడు ఈ విధానాలు ఎందుకని అడిగారు. ఇప్పుడికైనా ఈ విధానాన్ని విరమించి మధ్యాహ్నం భోజన పధకం బలోపేతం చేయాలని కోరారు. దీని పై గౌతు శిరీష సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్య కాబట్టి అందరూ శాసన సభ్యులు తోపాటు తనవంతు కృషి చేస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు వై మణమ్మ, బి శశిరేఖ కె మహాలక్ష్మి, కె. తులసి, జి పుణ్యావతి,యన్ అరుణ, ఆర్ సరస్వతి,పి సావిత్రి , కె పెద్దింటమ్మ,తదితరులుతో పాటు మధ్యాహ్న భోజనం పధకం కార్మికులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## అంబేద్కర్ అడుగుజాడల్లో మేము నడుస్తాం ..!

★ ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలు.

★ ఆదివాసి గిరిజన సంఘం హుకుంపేట మండల కమిటీ.





**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 14 :**అల్లూరి జిల్లా హుకుంపేట మండలం 14 ఏప్రిల్ ,మండలంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో డా బి ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు గిరిజన సంఘ అధ్యక్ష కార్యదర్శులు పి సోమన్న టి క్రిష్ణరావు తెలియజేశారు. హుకుంపేట జికె మండ పంచాయితీ సచివాలయం అలాగే దొంతురాయి గ్రామంల్లో జయంతి వేడుకలు నిర్వహించినట్టు వారు తెలిపారు.

విద్యార్థులతో ప్రభుత్వ పాఠశాల నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద చేరుకొని విగ్రహానికి పూల దండలతో అలంకరించి పెద్దఎత్తున నినాదాలు చేశారు అనంతరం బట్టి చిన్నారావు మాస్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆదివాసి గిరిజన సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు చినంనాయుడు,రాజ్యాంగ పిటికను అందరిచేత చదివించారు.

స్తానిక టీడీపీ, వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షులు శతక బొంజుబాబు, పాంగి అనిల్, ఎంపీటీసీ కొమ్మ,రమ,వైస్ ఎంపీపీ సుడిపల్లి, కొండలరావు, అడ్వకేట్ గొల్లూరి భూషణం,స్తానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు సభనుద్దేశించి మాట్లాడారు.

ఈ కార్యక్రమానికి టీడీపీ, వైఎస్ఆర్సీపీ,జనసేన నాయకులతోపాటు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రజలు విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**అనకాపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి, భారత రత్న డా. బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, అంకితభావంతో నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు ముఖ్య అతిథిగా హాజరై, డా. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికే చెందిన నేత కాదని, దేశ ప్రజలందరికీ ఆదర్శప్రాయులని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. కఠోర విద్యా సాధనతో, సామాజిక అసమానతలపై పోరాటంతో భారత దేశ భవిష్యత్తును మార్చిన మహనీయుడిగా ఆయనను అభివర్ణించారు.

కుల, మత, లింగ భేదాలు లేని సమాజ నిర్మాణం కోసం డా. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైందని తెలిపారు. స్త్రీలకు విద్యా హక్కులు, వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడంలో ఆయన పాత్ర విశేషమని గుర్తుచేశారు. బియర్ చూపిన మార్గంలో నడుస్తూ, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాల్గొనాలని అదనపు ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.బి ఇన్స్పెక్టర్ లక్ష్మి, ఇతర పోలీసు అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని డా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# మనుషుల్లో మహనీయుడు అంబేద్కర్

## గాజువాక తెదేపా కార్యాలయంలో ఘనంగా బీఆర్ అంబేద్కర్ జయంతోత్సవం





**గాజువాక:పెన్ పవర్ ,ఏప్రిల్ 14** రాజ్యాంగాన్ని రచించి మనుషుల్లో మహనీయుడిగా నిలిచిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని గాజువాక టిడిపి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు అన్నారు.పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందంటే ఆనాడు అంబేద్కర్ వేసిన పునాదే కారణమన్నారు.గత వైకాపా పాలనలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు.అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని,మోదీ సుపరిపాలనలో రాష్ట్రం ప్రగతి దిశగా పయనిస్తోందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు నిరంతరం రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారని,యువనేత,ఐటీ మంత్రి నారా లోకేష్ ఆలోచనా విధానాలతో రాష్ట్రానికి పెట్టుబడులు వెతుక్కుంటూ వస్తున్నాయని చెప్పారు.గాజువాక సమగ్రాభివృద్ధికి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు,గంధం శ్రీనివాసరావు చెరుకూరినాగేశ్వరరావు. ములకలపల్లి పెంటయ్య బ్యూటిఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు,బైపిల్లి గాంధీ,గోమాడ వాసు, తమరి శివ ప్రసాద్, నియోజవర్గ సిసిఎల్ అధ్యక్షులు వంగలపూడి అప్పలరాజు పోతినవెంకటేశ్వరరావు,దొడ్డి సత్యారావు, దాట్ల శ్రీనివాస్ రాజు . ఐ టీడీపీ జిల్లా ఇన్చార్జ్ కొత్తపల్లి ఉషారాణి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కుటుంబ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ కళాశాల లో అంబేద్కర్ జయంతి ఉత్సావాలు







**కూర్మన్న పాలెం : పెన్ పవర్ ,ఏప్రిల్ 14** :విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ, ఆటానమస్, దువ్వాడలోని విజ్ఞాన్ స్టూడెంట్ యాక్టివిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని డీన్ స్టూడెంట్ అఫైర్స్ శివ రామకృష్ణ, ఇంగ్లీష్ విభాగానికి చెందిన హిమబిందు, అసోసియేట్ డీన్ స్టూడెంట్ అఫైర్స్ శ్రావంతి సమన్వయం చేయగా, ఎస్.ఏ.సి విద్యార్థులు చురుకైన సహకారం అందించారని కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు .

విద్యార్థుల్లో డా. బి.ఆర్. అంబేద్కర్ గారి ఆలోచనలు , సేవలను పరిచయం చేయడానికి ఎలోక్యూషన్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలు, రన్నరప్‌లు మరియు పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.

సభను ఉద్దేశించి ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి విద్య, సమానత్వం మరియు రాజ్యాంగ విలువలు ఎంతో ముఖ్యమని వివరించారు. రెక్టర్ డా. వి. మధుసూదన రావు తన ప్రసంగంలో డా. బి.ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరించి సామాజిక న్యాయం సాధనలో విద్యార్థులు చురుకైన పాత్ర వహించాలని కోరారు .

## మహిళలు మరియు పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.



ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా.

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 14.** సమాజంలోని మహిళలు మరియు పిల్లల యొక్క భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా అన్నారు. మంగళవారం ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా, సీఐ ఎం వినోద్ బాబు ఆధ్వర్యంలో చింతపల్లి పాత బస్టాండ్ నుండి హనుమాన్ జంక్షన్ (టీ జంక్షన్) వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి మాట్లాడుతూ మహిళలు ఎక్కడైనా అసౌకర్యం, వేధింపులు వంటివి ఎదురైతే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో 112 నెంబర్ కు ఫోన్ చేసి సేవలను వినియోగించుకోవాలన్నారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు అశ్రద్ధ కనబరచకుండా మరింత జాగ్రత్తగా ఉండాలని, అపరిచితులతో మాట్లాడకూడదని అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే సైబర్ క్రైమ్ నుండి రక్షణ కోసం మొబైల్ ఫోన్లు సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని పోలీసు శాఖ ఎల్లప్పుడు మహిళలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సమాజంలో భద్రతా వాతావరణం నెలకొల్పడానికి ప్రజలు మరియు పోలీసుల మధ్య సహకారం ఎంతో అవసరమని ఆయన తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల మహిళలు, పిల్లల భద్రతపై ప్రజల్లో అవగాహన పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎం వినోద్ బాబు, ఎస్సై జి. వీరబాబు, సోషల్ మీడియా సిఐ ఎం.వి. రమణ, గూడెం కొత్త వీధి సీఐ సుధాకర్, ఎస్ ఐ సురేష్ కుమార్, సుమారు 200 మంది పోలీసు సిబ్బంది , మహిళలు, విద్యార్థినులు ర్యాలీలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరులో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**పాడేరు, పెన్ పవర్,ఏప్రిల్ 14:**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ముందుగా కళాశాల ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వనము చిట్టి అబ్బాయి మాట్లాడుతూ భారతీయ రాజకీయ వేత్త, సంఘసంస్కర్త అయిన డా. బి.ఆర్. అంబేద్కర్ జ్ఞాపకార్థం ఆయన జన్మదినమైన ఏప్రిల్ 14న ప్రతి ఏటా అంబేద్కర్ జయంతి లేదా భీమ్ జయంతి జరుపుకుంటారని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించారని, ఆయన జన్మదినాన్ని కొందరు 'సమానత్వ దినోత్సవం'గా కూడా పిలుస్తారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. పి. జానకిరావు, డా. గణేష్, జెకెసి సమన్వయకర్త జి. భాస్కరరావు, కె. అప్పలనాయుడు, బి. జయలక్ష్మి, రాధాకుమారి తదితర కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచనలే జగనన్న ఆశయాలు వైయస్సార్సీపి పాలనలో సామాజిక న్యాయం

★ పలాసలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన వైఎస్ఆర్సిపి నేతలు ......



**పలాస, పెన్ పవర్ : ఏప్రిల్ 14.** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు అనుసరణీయమని వైయస్ఆర్సీపీ పలాస నేతలు, జిల్లా ఉపాధ్యక్షులు పైల చిట్టిబాబు, బమ్మిడి దుర్యోధనరావు, శిష్టు గోపి సంయుక్తంగా పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం కాశీబుగ్గ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్సీపీ నేతలు మాట్లాడుతూ, భిన్నత్వంలో ఏకత్వం గల భారతదేశం, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగా ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా విరాజిల్లుతున్నట్లు చెప్పారు. అంబేద్కర్ ఆలోచన విధానమే మన దేశాన్ని ప్రపంచ దేశాలలోనే ఒక భిన్నమైన దేశంగా నిలబెట్టిందని అభిప్రాయపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి.. అంబేద్కర్ ఆలోచనలనే తన ఆశయాలుగా మలుచుకొని ఆయన కలలుగన్న సమానత్వ సమాజ స్థాపన దిశగా ముందుకు సాగారు అన్నారు. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బడుగు బలహీన వర్గాల తో పాటు అనేక చిన్నచిన్న సామాజిక వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించారని వారు గుర్తు చేశారు. ఒక విధంగా సామాజిక న్యాయం వైఎస్ఆర్సిపి ప్రభుత్వ పాలనలోనే జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బడుగు, బలహీన వర్గాలపై దాడులు చేస్తూ, వాళ్లను అన్ని విధాలుగా ఇబ్బందులు పాలు చేస్తూ, అణచివేసే కార్యక్రమం చేపట్టిందని విమర్శించారు. ఒక విధంగా మన రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అవుతుందని, కేవలం రెండేళ్ల కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడంతో పాటు పరిపాలనలో పూర్తిగా విఫలం అయిందని, ప్రజలు మళ్లీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని పట్టం కట్టేందుకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మీసాల సురేష్, ఆర్ట్ లక్ష్మణ్, మోహన్ రావు, పలువురు వైసిపి నేతలు, దళిత నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు అజరామం





**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,ఏప్రిల్ 14** డాక్టర్ బి.ఆర్. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర పాల్గొని 85వ వార్డులో పలు గ్రామాలు ఫార్మాసిటీ కాలనీ, పినమడక,కొండయ్య వలస అంబేద్కర్ కాలనీ, కొండయ్య వలస సెంటరు, అగనంపూడి హై స్కూలు లో ఉన్నటువంటి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . జనసేన అధ్యక్షుడు గవర సోమశేఖర్, ఇల్లపు ప్రసాదు, విందుల రాజు, వైసిపి అధ్యక్షుడు పూర్ణానంద శర్మ, ఏరియా హాస్పిటల్ డైరెక్టర్లు డొక్కా రమేష్, గజ్జల నూకరాజు, బలిరెడ్డి సత్యనారాయణ, కొర్రాయి నాగార్జున, కడవల రమణ, మేడి చెట్టి ఉమామహేశ్వరరావు, బండారు చందు, వడ్డాది శ్రీను,ఊరుకూటి అప్పలరాజు, కొయ్య సింహాద్రి,పట్టా పైడి రత్నం, గంతకోరు సత్యవతి,పృథ్వీరాజ్, దువ్వాడ ట్రాఫిక్ సిఐ ప్రసాదు, స్టీల్ ప్లాంట్ సీప్ జనరల్ మేనేజర్ వసంతరావు, హ్యూమన్ రైట్స్ కార్యదర్శి ఆశాజ్యోతి, పరంధామయ్య , చల్లా గణేష్, చిమ్మిటి అర్జున, కసిపల్లి శ్రీను, పప్పల కనకారావు, చిమ్మిటి ఈశ్వరరావు, పప్పల చిన్నారావు, పప్పల శ్రీనివాసరావు, సాలాపు అచ్చిబాబు, గొల్లివిల్లి పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపాలెంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహణ



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఏప్రిల్ 14 :** స్థానిక విశాఖ పశ్చిమ, కొత్తపాలెం, 89వ వార్డు పరిధిలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ దాడి వెంకటరమేష్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దాడి సుందర్రావు, మేడిశెట్టి శ్రీకాంత్, ఎస్. శ్రీనివాసరావు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు. వారు అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ, సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమం శాంతియుత వాతావరణంలో నిర్వహించబడగా, పాల్గొన్న నాయకులు మరియు కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## 73వ వార్డులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**గాజువాక ;పెన్ పవర్ ,ఏప్రిల్ 14 :**జీవీఎంసీ 73వ వార్డు టీడీపీ క్లస్టర్ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జి బలగ బాలు నాయుడు ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . నాయకులు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా బాలు నాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగన్ని రచించి భిన్న మతాలకు,కులాలకు ,ప్రాంతాలకు సమానత్వం కల్పించారని ఆ మహానుభావుడి ముందు చూపుతో నేడు అణగారిన వర్గాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు అంబేద్కర్ చూపిన స్ఫూర్తినీ మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని అన్నారు. .అనంతరం వార్డు పరిధిలోఉంటూ న్యాయ వృత్తిలో విశేష సేవాలాందిస్తున్న స్థానిక మహిళా న్యాయవాది బి వెంకటలక్ష్మి ని వార్డు నాయకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వార్డు వైస్ ప్రెసిడెంట్ కూరాందాస్ కృష్ణ, బగ్గు రాజారావు, సీనియర్ నాయకులు గార గోపి, మొల్లి రాధ ప్రకాష్, అజయ్ కుమార్, పెంటరావు, అప్పారావు, నర్సింగారావు, నరసింహులు , పంపన శ్రీను, కొలగాని శ్రీను, లక్ష్మి నారాయణ, గోపాల్ , రమేష్, బాబ్జి మహిళా నాయకులు రాణి, జ్యోతి, ప్రియా, సంతోషిణి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా పోలీస్ నూతన పోలీస్ స్టేషన్ భవనాల ప్రారంభం

ప్రజా భద్రతే లక్ష్యంగా ఆధునిక పోలీసింగ్‌కు అడుగు



**అనకాపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 14 :** స్థానిక అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం సబ్‌డివిజన్ పరిధిలోని నాతవరం, కృష్ణదేవిపేట, గొలుగొండ మండలాల్లో నిర్మించిన నూతన పోలీస్ స్టేషన్ భవనాలను రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మరియు హోంమంత్రి వంగలపూడి అనిత ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ప్రభుత్వం స్పెషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్కీమ్ కింద ఒక్కో పోలీస్ స్టేషన్‌కు రూ. 2.5 కోట్ల నిధులను కేటాయించి, ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆధునిక సదుపాయాలతో ఈ భవనాలను నిర్మించింది.

నూతన భవనాల్లో సీసీటీవీ కెమెరాలు, ఆధునిక కౌన్సిలింగ్ గదులు, మహిళా పోలీసులకు ప్రత్యేక విశ్రాంతి గదులు, బందోబస్తు సిబ్బందికి అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ పోలీస్ వ్యవస్థను ఆధునీకరిస్తోందన్నారు. జిల్లా పోలీసులు గత రెండు సంవత్సరాలగా మంచి పనితీరు కనబరుస్తున్నారని ప్రశంసించారు. నాతవరం, గొలుగొండ ప్రాంతాల్లో గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ "గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ మా లక్ష్యం" అని స్పష్టం చేశారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి కేసుల్లో కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందించేందుకు మౌలిక సదుపాయాల అభివృద్ధి కొనసాగుతోందన్నారు. ఐజీ గోపీనాథ్ జట్టి ఆధునిక భవనాలతో పోలీస్ సిబ్బంది పనితీరు మెరుగుపడి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందుతాయని తెలిపారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఈ భవనాలు ప్రజా కేంద్రిత పోలీసింగ్‌కు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాతవరం ఎస్సీ కాలనీలో జరిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో స్పీకర్, హోంమంత్రి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణ, అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. నూతన పోలీస్ స్టేషన్ భవనాల ప్రారంభంతో అనకాపల్లి జిల్లాలో పోలీసింగ్ మరింత ఆధునికంగా, ప్రజలకు చేరువగా మారనుందని అధికారులు భావిస్తున్నారు. ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే దిశగా ఇది కీలక అడుగుగా నిలవనుంది.

## నాతవరం అభివృద్ధికి కేటాయింపులు....





గంజాయి నిర్మూలనపై కీలక ఆదేశాలు..

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు.......

నాతవరంలో పర్యటించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరియు హోంమంత్రి వంగలపూడి అనిత....

**నాతవరం,పెన్ పవర్ (ఏప్రిల్ 14):**

అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో మంగళవారం అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు,రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ కాలనీలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ గృహాన్ని ప్రారంభించడంతో పాటు,రూ. 7.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన నాతవరం పోలీస్ స్టేషన్ భవనాన్ని వారు లాంఛనంగా ప్రారంభించారు.

పోలీస్ వ్యవస్థపై దిశానిర్దేశం

సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ,గంజాయి మరియు రౌడీయిజాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసులను ఆదేశించారు.గంజాయి అక్రమ రవాణాలో ఏ పార్టీ వారు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తి లేదని, తన-పర భేదం లేకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు.అలాగే అనుమతి లేకుండా విక్రయిస్తున్న ప్లాట్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.హోంమంత్రిగా అనిత సమర్థవంతంగా పనిచేస్తున్నారని ఆయన ప్రశంసించారు.?అత్యాధునిక వసతులతో పోలీస్ స్టేషన్లు

నూతనంగా ప్రారంభించిన మూడు పోలీస్ స్టేషన్ భవనాలను ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒక్కో భవనానికి రూ. 2.50 కోట్ల చొప్పున నిర్మించారు.పది వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ ప్లస్ టూ పద్ధతిలో నిర్మించిన ఈ భవనాల్లో మహిళా పోలీసులకు రెస్ట్ రూమ్స్, బ్రీఫింగ్ హాల్,కంప్యూటర్ రూమ్, సిబ్బందికి డార్మిటరీ వంటి ఆధునిక వసతులు కల్పించారు.దీనివల్ల పోలీసు వ్యవస్థ ప్రజలకు మరింత చేరువవుతుందని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి భారీ నిధులు

నియోజకవర్గ అభివృద్ధికి సుమారు రూ. 425 కోట్లు వెచ్చించినట్లు నేతలు వెల్లడించారు.నాతవరం మండలానికి రూ. 45 కోట్లు,గొలుగొండ మండలానికి ఉపాధి హామీ,విద్యా,వైద్య రంగాల కింద భారీగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచిత విద్యుత్‌తో పాటు ఆర్థిక ప్రయోజనం కూడా చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐజీ గోపీనాథ్,ఎస్పీ తుహిన్ సిన్హా,తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ,జనసేన నియోజవర్గ ఇన్చార్జి సూర్యచంద్ర, మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు, నేతల విజయ్ కుమార్, నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులు అపిరెడ్డీ మాణిక్యం, గన్నవరం పిఎసిఎస్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియ్య, తాండవ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ మేడపరెడ్డి జోగు బాబు, ఎంపీడీవో ఎం. సత్య శ్రీనివాస్,తాసిల్దార్ చందన రేఖ, స్థానిక ఎస్సై వై తారకేశ్వరరావు,టిడిపి నాయకులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ గారి 135వ జయంతివేడుకలు





**గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 14** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని

అంబేద్కర్ జగ్జీవన్ రామ్ యువజన సేవా సంఘం ఎస్సి ,ఎస్టీ ,బీసీ గాజువాక నియోజకవర్గం 72వ వార్డ్ ఎస్సీ కాలనీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వైస్సార్సిపి 72వ వార్డు ఇన్చార్జి సిరట్ల శ్రీనివాస్, 72వ వార్డు టిడిపి అధ్యక్షుడు అక్కిన లక్ష్మణరావు పాల్గొన్నారు . సిరట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద అంబేద్కర్ విగ్రహన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి పెట్టించారని, అంబేద్కర్ చిరస్మరణీయుడు అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కొల్లిదేముడు, కొల్లి ఈశ్వరరావు, కన్నారావు,మండేసత్యనారాయణ, కైలాస్, ప్రభాకర్, డాక్టర్ రమేశ్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు రంగంలో అణగారిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించడమే అంబేద్కర్ కి ఇచ్చే ఘన నివాళులు.


ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నయ్య పడాల్.




**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 14.** రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ ప్రైవేటు రంగంలో అణగారిన వర్గాలకు రిజర్వేషన్ను కల్పించడమే అంబేద్కర్ కి మనం ఇచ్చే నిజమైన ఘన నివాళులు అని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ప్రజా సంఘాలు ఎస్ఎఫ్ఐ ఆదివాసీ గిరిజన సంఘం తో కలిసి 135వ జయంతిని పురస్కరించుకొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నయ్య పడాలి మాట్లాడుతూ ప్రభుత్వ రంగం పాలకుల పుణ్యమా అని పతనమవుతున్న ఈ తరుణంలో పెద్ద ఎత్తున ప్రైవేటు రంగం పెరుగుతుందని దళితులు గిరిజనులు అణగారిన వర్గాల వారికి రిజర్వేషన్లు అందరిని ద్రాక్షగా మారిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ వంటి పెద్ద పెద్ద ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు శక్తులకు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు పండుతుందన్నారు. సంవత్సరాలుగా పోరాటం కొనసాగుతుందని గుర్తు చేశారు. ఆకాశమే హద్దుగా ప్రభుత్వ రంగం మరణిస్తుందని సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా దళిత గిరిజనులు ఇంకా అభివృద్ధి చెందలేదని అన్నారు. ఇటువంటి పరిస్థితులలో కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని ఒకటి ధ్వంసం చేస్తుందని అణగారిన వర్గాల వారు ఒక తాటిపైకి వచ్చి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడమే లక్ష్యంగా ముందుకు కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివాసీ ప్రాంతంలో ఐదవ షెడ్యూల్డ్ భూభాగమంతా ఆదివాసీ గిరిజనుల దీనని పెస గ్రామసభ గిరిజన సలహా మండలి ఆమోదంతో రాష్ట్ర గవర్నర్ రాష్ట్రపతికి తప్ప రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన మంత్రులకి గిరిజన చట్టాలపై ఏ రకమైన అధికారం లేదని రాజ్యాంగం సూచిస్తున్నప్పటికీ జీవో నెంబర్ 3 సుప్రీంకోర్టు రద్దు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. గిరిజన ప్రాంతంలో 100 శాతం రిజర్వేషన్ కల్పించవలసిందేనని 20075 జీవో ప్రతిపాదన చేసి దాని స్థానంలో జీవో నెంబర్ తెలియని తీసుకొచ్చారని ఇప్పుడు ఆ జీవో నెంబర్ త్రీ కూడా రద్దుచేసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. గిరిజన ప్రాంతంలో గిరిజనులకు తప్ప ఎవరికి ఉద్యోగాలు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. గిరిజన ప్రత్యేక డీఎస్సీ ద్వారానే చదువుకున్న గిరిజన నిరుద్యోగులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు. 1/70 చట్టం నిర్వీర్యం అవుతుందని చట్టాలు కాబోడవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి జీవన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

# రాజ్యాధికారమే మాస్టర్ కి : డాక్టర్ తెన్నేటి జయరాజ్






- బలహీన వర్గాలైన బహుజనులకు నిజమైన రక్షణ, సమాన హక్కులు, సామాజిక న్యాయం రాజ్యాధికారంతోనే సాధ్యమని డాక్టర్ తెన్నేటి జయరాజ్ స్పష్టం చేస్తూ, అంబేద్కర్ ఆలోచనలను భావితర మేధావులు లోతుగా గ్రహించి దేశ భవిష్యత్తు దిశను మార్చాల్సిన బాధ్యత ఉందని పిలుపునిచ్చారు.
- అంబేద్కర్ భావజాలంపై ఆంధ్ర యూనివర్సిటీలో మెమోరియల్ లెక్చర్
- బహుజన రక్షణకు రాజ్యాధికారమే మార్గమన్న డా. జయరాజ్
- కాన్షీరాం ఆచరణలో అంబేద్కర్ సిద్ధాంతం
- స్కిల్ డెవలప్‌మెంట్‌లో భారత్ వెనుకబాటుపై విమర్శలు
- భావితర మేధావులపై దేశ భవిష్యత్తు బాధ్యత

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్, విశాఖపట్నం , ఏప్రిల్ 14:** బలహీన వర్గాలైన బహుజనులకు రాజ్యాధికారమే మాస్టర్ కి అని అంబేద్కర్ భావించినట్లు డాక్టర్ తెన్నేటి జయరాజు విశ్లేషించారు. మంగళవారం ఆంధ్ర యూనివర్సిటీ, సైన్స్ కాలేజ్ లో అంబేద్కర్ చైర్ వారు నిర్వహించిన ప్రత్యేక కార్యం క్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రొఫెసర్ ఎం. జేమ్స్ స్టీఫెన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ మెమోరియల్ లెక్చర్ అని ప్రత్యేక కార్యక్రమంలో రాజ్యాధికారం ద్వారానే బహుజనులకు రక్షణ కలుగుతుందని అంబేద్కర్ గారి దృఢంగా భావించినట్లు ఆయన ఉపన్యసించారు.

అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కాన్సిరాం గారి ఆచరణలో చూపించారని, దాని ద్వారా బహుజనులకు రాజ్యాధికారం దక్కడంతో పాటు ఆ పాలనలో బహుజనులకు కొంత రక్షణ కూడా కలిగిందని వివరించారు. ప్రపంచ దేశాల్లో భారత దేశ స్థానం మానవతా విలువలు పాటించడంలో అట్టడుగు స్థాయికి దిగజారిపోవడం పాలితుల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అని విమర్శించారు. తమను తాము విశ్వగురువులుగా పరిచయం చేసుకోవడం ఏవిధంగా సమంజసమని ప్రశ్నించారు. కేవలం 4.5 శాతం స్కిల్డ్ వర్కర్ కలిగిన భారతదేశం ఇతర దేశాలకు ఏమి నేర్పించగలుగుతుందని ఆయన ప్రశ్నించారు. తప్పుడు మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాకుండా ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని చులకన చేస్తున్నారని, అవగాహన లేని నాయకులు రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారని విమర్శించారు. ప్రపంచంలో సౌత్ కొరియా 90%, జపాన్ 80%, జర్మనీ 77% స్కిల్డ్ వర్కర్స్ ని కలిగి అభివృద్ధి చెందుతుంటే కేవలం 4.5% స్కిల్ వర్కర్స్ కలిగిన భారతదేశం విశ్వగురువులమని ఎలా చెప్పుకుంటున్నారని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగపు హక్కులను నిర్దాక్షిణ్యంగా కాలరాస్తూ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారని, మేధావులైన బహుజనలందరూ దీనిని గ్రహించి చక్కదిద్దాల్సి ఉందని అన్నారు.

ఈ సమావేశంలో అంబేద్కర్ ఆలోచన విధానం పై లోతైన విశ్లేషణ చేస్తూ ఆయన ఆకాంక్షను బహుజన మేధావులు గ్రహించి దేశ భవిష్యత్తును చక్కదిద్దాల్సిన బాధ్యత భావితరాల మేధావుల పైనే ఉందని ఆంధ్ర యూనివర్సిటీ స్కాలర్స్ ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రత్నం, ప్రొఫెసర్ పాల్గగ్లస్,ప్రొఫెసర్ జయరావ్, ఆంధ్ర యూనివర్సిటీ మహిళా స్కాలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ నియోజకవర్గంలో అంబేద్కర్ జయంతి



పలు ప్రాంతాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 14:** దక్షిణ నియోజకవర్గంలో భారత రాజ్యాంగ నిర్మాత 135వ జయంతి వేడుకలు వాడవా డలా ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సంద ర్భంగా దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొద టగా సీతంపేటలోని కార్యాలయంలో అంబే ద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు ల ర్పించిన ఎమ్మెల్యే, ఆయన ఆశయ సాధనకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమం లో జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అనంతరం 31వ పరిధిలోని ఎల్ఐసీ బిల్డింగ్ వద్ద జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొని అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికా రులు, కూటమి నాయకులు హాజరయ్యారు.

32వ వార్డు భీమ్ నగర్‌లో గ్రామ కమిటీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, రంగవల్లులను తిలకించి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. స్థానిక నాయ కులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. 30వ వార్డులో మాజీ కార్పొరేటర్ జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యేతో పాటు టిడిపి ఇన్‌చార్జ్ సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 7 మంది అవసరమైన వారికి వీల్‌చైర్లు పంపిణీ చేశారు. అంబేద్కర్ సమాజ అభివృద్ధికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.

29 వ వార్డులో పెంట వీధిలో రూ.2 లక్షలతో నిర్మించిన షెడ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రజల అభ్య ర్థన మేరకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.

36వ వార్డులో ఏవిఎన్ కాలేజీ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, టిడిపి ఇన్‌చార్జ్ సుధాకర్ కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలు తమకు మార్గదర్శకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాలన్నింటిలో కూటమి నాయకులు, స్థానిక నేతలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



మాల మహానాడు విశాఖ జిల్లా అధ్యక్షుడు దద్దిమి కోటేశ్వరరావు



**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఏప్రిల్ 14:** విశాఖ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దద్దిమి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత,నవ భారత నిర్మాణ శిల్పి,జ్ఞానానికి ప్రతిరూపం భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ మహనీయుని స్మరించుకోవడం మనందరి బాధ్యతని.అంబేద్కర్ కేవలం ఒక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని ఆయన దేశంలో జ్ఞానానికి ప్రతిరూపంగబావిస్తూ ఆయన జన్మదినాన్ని 'ప్రపంచ జ్ఞాన దినోత్సవం' (వరల్డ్ నాలెడ్జ్ డే) జరుపుకుంటున్నాతన్నారు. ప్రపంచమే కొనియాడే అంతటి మేధావి మన దేశంలో జన్మించడం మనందరికీ గర్వకారణం భావిస్తున్నామన్నారు. ఆయన ఇచ్చిన "చదువుకో, సమీకరించు, పోరాడు" అనే స్ఫూర్తితో, సమానత్వం కలిగిన సమాజాన్ని నిర్మించడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అంటూ కొనియాడారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులపాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, లైసెన్సు సర్వేయర్

శ్రీనివాస్,కృష్ణమక్క ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. మాల మహానాడు సిటీ ప్రెసిడెంట్ బాలస్వామి, సిటీ మహిళా ప్రెసిడెంట్ విమల,మువ్వల రవి రాజబాబు,గుడపాటి విక్టర్,పోత్రకొండ ధర్మరావు, పట్టా నూకరాజు.సురేష్, జనసేన 13వార్డ్ అధ్యక్షులు నీలిపైడిరాజు,సురేష్ .రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి వానపలి ఈశ్వరావు, సత్యాల వెంకట్, బోణి శ్రీనివాస్ కనకరాజు,కామేష్, రాము,శ్రీను,బేగం,శ్రీను, బంగారాంమ్మ, కృష్ణ .రాధమ్మ, మర్య దాస్, శ్రీ కృష్ణాపురం మరికజక్కన్న,కాకరగోవింద్, ప్రెసిడెంట్ వంకర బాబురావు, రాజేశ్వరి, నాగమణి, రమణమ్మ, శ్రీధర్, వీరబాబు,ముద్దాడ పవన్ కుమార్ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## వాడ వాడల దాదా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 14** జీవీఎంసీ 66 వార్డులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇందిరా కాలనీలో అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన 66వ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త భారతరత్న అవార్డు గ్రహీత బడుగు బలహీన మైనార్టీ వర్గాల ఆశాజ్యోతి న్యాయవాదిగా ఆర్థికవేత్తగా రాజకీయవేత్తగా సామాజికవేత్తగా సమాజంలో కులము మతము లేదు అందరూ సర్వమత సమైక్యత తో ఉండాలని పిలుపునిచ్చిన మహనీయుడని కొనియాడారు . మహనీయుల అడుగుజాడల్లో నడవాలని కోరారు . మాజీ కార్పొరేటర్ ఇమ్రాన్, మాజీ కౌన్సిలర్ లంకలత, గోమడవాసు, మిశ్రా, ఉరుకుటి నాగేశ్వరరావు, అంబేద్కర్ యువజన సేవా సంఘం సభ్యులు ఇంద్రా కాలనీవాసులు పాల్గొన్నారు.

## పేద గిరిజన విద్యార్థులకు గ్రూప్స్ మెటీరియల్ అందజేసిన ఉప తహసీల్దార్

ఆదర్శంగా నిలుస్తున్న దుమంతి సత్యనారాయణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 14:** అందరూ చదవాలి, అందరూ ఎదగాలన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా గూడెం కొత్తవీధి ఉప తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారు. నిరుపేద గిరిజన నిరుద్యోగ యువతకు వేల రూపాయల విలువైన గ్రూప్స్ పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందజేసి ఆయన తన ఉదారతను చాటుకున్నారు.అల్లూరి జిల్లా కొయ్యూరు గ్రామానికి చెందిన దుమంతి సత్యనారాయణ పేద కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించారు. అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం జీకే వీధి మండల రెవెన్యూ ఉప తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణతో పాటు సెలవు దినాల్లో కూడా సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. తాజాగా అంబేద్కర్ జయంతి సందర్భంగా జీకే వీధి మండలం దుచ్చరపాలెం గ్రామానికి చెందిన పలాస బాలకృష్ణ, పెదపాడు గ్రామానికి చెందిన సిందేరి సురేష్, తోకరాయి గ్రామానికి చెందిన రెడ్డి సంజీవరావు అనే ముగ్గురు పేద గిరిజన విద్యార్థులకు గ్రూప్-1, గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సహాయం వారి భవిష్యత్తుకు బాటలు వేసేలా ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా తల్లిదండ్రులను కోల్పోయిన ముగ్గురు పిల్లలను కూడా చదివిస్తూ ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారు.నిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తున్న ఉప తహసీల్దార్ సత్యనారాయణను పలువురు అభినందిస్తున్నారు.

## విశాఖను సౌర విద్యుత్ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

- అంధుల పాఠశాలలో 5కెవి సోలార్ ప్రాజెక్ట్ ప్రారంభం





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 14 :**విశాఖపట్నం జిల్లాను సౌర విద్యుత్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్థానిక ఎంపీ శ్రీ భరత్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొ ని ఎంవిపిలోని హెలెన్ కెల్లర్ విజువల్లీ ఛాలెంజ్డ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 5 కిలోవాట్ సామ ర్థ్యం గల సోలార్ విద్యుత్ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, ఎమ్మెల్యే వెలగపూ డి రామకృష్ణ బాబుతో కలిసి ఆయన మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం సూర్యఘర్' పథకం ద్వారా దేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. పెరుగుతున్న ఇంధన అవసరాలు, ప్రపంచ వ్యాప్తంగా నెలకొ న్న అనిశ్చిత పరిస్థితుల దృష్ట్యా సౌర విద్యుత్ వినియోగం అత్యవసరమని పేర్కొన్నారు. సాధారణ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ ద్వారా తక్కువ ఖర్చుతో విద్యుత్ లభిస్తుందని, సామాన్య ప్రజలకు ఇది ఎంతో మేలు చేస్తుందని చెప్పారు.సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో పాటు తక్కువ వడ్డీ రుణ సౌకర్యం కల్పిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ప్రత్యేకంగా మద్దతు అందిస్తున్నదని వివరించారు. విశాఖ జిల్లాలో ఇప్పటికే వేల సంఖ్యలో సోలార్ కనెక్షన్లు ఏర్పా టవుతున్నాయని, త్వరలోనే రాష్ట్రంలో అగ్రస్థా నానికి చేరుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ మాట్లాడుతూ పీఎం సూర్యఘర్ పథకం కింద వాట్సన్ గ్రూప్ సహకారంతో అంధుల పాఠశా లలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ప్రశం సనీయమన్నారు. ప్రభుత్వ పథకాలకు స్వచ్ఛం ద సంస్థలు తోడైతే ప్రజలకు మరింత ప్రయోజ నం చేకూరుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లా డుతూ అంబేద్కర్ జయంతి రోజున ఈ ప్రాజెక్ట్ ప్రారంభించడం శుభ సూచకమన్నారు. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.


కార్యక్రమంలో భాగంగా ప్రముఖులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృథ్వితేజ్, రైజింగ్ హెలెన్ కెల్లర్ సొసైటీ ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ సోలార్ సారథ్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు




**గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 14** జీవీఎంసీ జ మహా విశాఖ నగర పాలక సంస్థ 65వార్డు కాకతీయ ఆర్చి రోడ్ లో ఏప్రిల్ 8న ధర్మాల శ్రీనివాస్ రావు జన్మదినోత్సవ సందర్భంగా ప్రారంభమైన మజ్జిగ చలివేంద్రం నాగిశెట్టి శ్రీను సారథ్యంలో 7వ రోజు విజయవంతంగా బాటసారులకు మజ్జిగ , త్రాగునీరు అందిస్తున్నారు . వేసవి వేడికి మజ్జిగ ఎంతో ఉపశమనాన్ని ఇస్తుందని నియోజకవర్గంలో అరకొరగా చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. వేసవి వేడికి చలివేంద్రాల దగ్గర ప్రజలు అధిక సంఖ్యలో ఉంటున్నారు. ఎండల మండుతున్న వేడిని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాన్ని గత ఏడు రోజులుగా విజయవంతంగా నడుపుతున్న స్మార్ట్ సోలార్ సారథ్యంలో ఈ వేసవి మూడు నెలలపాటు చలివేంద్రాన్ని నడిపిస్తామని , దాతలు పెద్ద మనసు చేసుకొని విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని నాగిశెట్టి శ్రీను కోరారు . ఈ కార్యక్రమంలో పెంటకోట నాగేశ్వరరావు, మద్దాల అప్పారావు, సోలార్ ప్యానల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు పంచాయతీల్లో ఓటర్ జాబితాల విడుదల



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 14:** మండలంలో ఏప్రిల్ 15 వ తేది న అన్ని గ్రామ పంచాయతీల్లో సాధారణ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ జాబితాలు ప్రచురించనున్నట్లు ఎంపీడీఓ రమణబాబు, ఉప మండల అభివృద్ధి అధికారి రత్నకుమార్ తెలిపారు. గ్రామస్తులు తమ పేర్లు ఓటర్ జాబితాల్లో ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఏవైనా పొరపాట్లు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేసి సవరించుకోవాలని పేర్కొన్నారు.